క్లుప్తంగా

నక్కలపాలెంలో నేత్ర దానం

ఇంకొల్లు(చినగంజాం): మండలంలోని నక్కల పాలెం గ్రామానికి చెందిన చేబ్రోలు రాధాకృష్ణ మూర్తి(64) శనివారం మృతి చెందడంతో ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. బెల్లం కొండ వాసు ఇచ్చిన సమాచారం మేరకు ఇంకొల్లు రోటరీ అవయ వదాన కమిటీ సభ్యులు గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే దాత కార్నియాలను సేకరించారు. దాత కుటుంబ సభ్యులు భార్య ప్రమీలరాణి, వేణుబాబు, రాధిక, బాల శ్రీను, పవన్, శేషు, రుక్మిణిలకు రోటరీ అవయ వదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు(స్వామి), రోటరీ క్లబ్ అధ్యక్షుడు బలగం కోటేశ్వరరావు, కార్యదర్శి అలవల రాఘవరెడ్డిలు ధన్యవాదాలు తెలియజేశారు.

రాధాకృష్ణ విగ్రహాల ప్రతిష్ఠ



రాధాకృష్ణ విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న దాత రాధా మాధవి, మహావీర్

వేటపాలెం: చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొత్త పాలెం రోడ్డులోగల దత్తక్షేత్రంలో నూతనంగా నిర్మించిన కృష్ణప్ప మందిరంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధాకృష్ణా విగ్రహాలను శనివారం ప్రతిష్ఠించారు. కృష్ణాష్టకం, హరేరామ సంకీర్తనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రాధాకృష్ణులను దర్శించుకొని పూజలు చేశారు. దాత రాధా మాధవి, మహావీర్, క్షేత్రం కన్వీనర్ ప్రమీల దేవి, సహాయ కార్యదర్శి మురళీకృష్ణ, రాంబాబు, సత్యనారాయణ, రాము, వెంకటరావు, రాజశ్వరి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థినికి నగదు బహుమతి



ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న యానాదమ్మ

చినగంజాం: ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థిని అక్కల నాగవరలక్ష్మికి అంగన్‌వాడీ టీచర్ దాత కోట యానాదమ్మ శనివారం నగదు బహుమతి అందజేశారు. రాజుబంగారుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన అక్కల నాగవరలక్ష్మి ఆర్కే వేలీలో ట్రిపుల్ ఐటీ సీటు సాధించింది. ఆమె ప్రతిభకు మెచ్చిన యానాదమ్మ ఆమెకు రూ. 5116లు బహుమతిగా అందజేశారు. దాంతో పాటు పాఠశాలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

కొనసాగుతున్న పూజా కార్యక్రమాలు



స్వామి వారి విగ్రహాలకు పాలాభిషేకం

జె.పంగులూరు: శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారి ఆలయ (చిలుకూరి వారి దేవర) ప్రతిష్ఠా మహోత్సవం పంగులూరు గ్రామంలో గత మూడు రోజుల నుంచి ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడో రోజు అయిన శనివారం ఉదయం 5.30 గం అనుష్ఠానములు, 7.30 గంటల నుంచి నిత్యార్చనలు, అవాహన నిర్వహించారు. అంతక ముందు స్వామి వారి విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. చివరి రోజు అయిన ఆదివారం ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం, అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెద్దల తెలియజేశారు.

ట్రాఫిక్ కష్టాలు తీరేదెలా?



రాష్ట్రీయ రహదారి



రాష్ట్రీయ రహదారిలోని మలుపు ఇలా..

- అద్దంకి పట్టణంలో పెరిగిపోతున్న సమస్య
- రాష్ట్రీయ రహదారి నుంచి ఇతర రాష్ట్రాలకు నిత్యం వేలాది వాహనాల రాకపోకలు
- ప్రత్యామ్నాయం లేకపోవడంతో తిప్పలు

అద్దంకి: పెరిగిపోయిన పట్టణం, మరో వైపు నామ్ రహదారి.. అలాగే మేదరమెట్ల వద్ద జాతీయ రహదారి, రేణింగవరం జాతీయ రహదారి నుంచి అద్దంకి వస్తున్న వాహనాలతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. నిత్యం రహదారి నుంచి వేలాది భారీ వాహనాలు ఇతర రాష్ట్రాలకు పరుగులు పెడుతున్నాయి. రహదారిలో మూడు మలుపులు, రెండు వైపులా వీధి బండ్లు, వివిధ చిన్న వ్యాపారాలు ఉండటంతో ప్రతి రోజూ ఎక్కడో చోట ప్రమాదం సంభవించడం, ప్రాణాలు గాల్లో కలవడం, లేదా క్షతగాత్రులు కావడం పరిపాటిపగా మారింది. ఇంత జరుగుతున్నా, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

50 వేలకు చేరిన జనాభా

అద్దంకి పట్టణ జనాభా 50 వేలకు చేరింది. శివారు కాలనీలు పెరిగాయి. దీంతో నిత్యావసరాల కోసం, వివిధ అవసరాల కోసం పట్టణంలోకి వచ్చే వాహనాల సంఖ్య పెరిగిపోయింది. అలాగే రేణింగవరం, మేదరమెట్ల వద్దనున్న జాతీయ రహదారి నుంచి వచ్చే ఇతర రాష్ట్రాల భారీ వాహనాలుకూడా పట్టణంలోకి వస్తుండటంతో రద్దీ ఎక్కువైంది. నిమిషానికి సుమారు 200 వాహనాలు ప్రయాణిస్తుండటం సమస్యగా మారింది. ట్రాఫిక్‌ను తగ్గించేందుకు వీలుగా బైపాస్ రహదారి లేకపోవడంతో పాటు రాష్ట్రీయ రహదారిలో మూడు చోట్ల ఫ్లైఓవర్లు లేకపోడం ట్రాఫిక్ సమస్యకు మూలకారణంగా మారింది.

మినీ బైపాస్‌తో సమస్య తీరేనా?

పట్టణంలోని సూర్య రెస్టారెంట్ నుంచి రేణింగవరం రహదారి వరకు ఉన్న ఎన్నెస్పీ కాలువ కట్టకు రెండు వైపులా రహదారిని నిర్మించేందుకు అనుమతి లభించింది. ఇక్కడ రెండు వైపులా ఏడు మీటర్ల వెడల్పుతో రహదారిని పీపీపీ పద్ధతిలో నిర్మించడానికి ప్రతిపాదించారు. అయితే ఈ రహదారి వలన పెద్దగా వరిగేది లేదని, కొంత మేర మాత్రమే ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ట్రాఫిక్ బోర్డులు, కంట్రోలింగ్ సిస్టమ్?

పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎస్పీ దృష్టికి వెళ్లగా ఆయన నలుగురు పోలీసులను ట్రాఫిక్ కంట్రోల్ కోసం నియమించినట్లు సీఐ సుబ్బరాజు చెప్పారు. అయితే పట్టణంలో ప్రధానంగా ట్రాఫిక్ జామ్ అయ్యే భవానీ సెంటర్, రద్దీగా ఉండే పొట్టి శ్రీరాములు సెంటర్, అంబేడ్కర్ సెంటర్, బస్టాండు సెంటర్ వంటి ప్రాంతాల్లో కూడళ్లతో, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థతోపాటు, అక్కడ స్టాప్ అండ్ మూవ్ పాయింట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> **ట్రాఫిక్‌కు నలుగురు**
>
> ట్రాఫిక్ సమస్య ఎక్కువ కావడంతో నలుగురిని ట్రాఫిక్ కంట్రోల్ కోసం ఇచ్చారు. అయితే భవానీ సెంటర్‌లో ట్రాఫిక్ పెరిగి పోయింది. రోడ్డు ఇరుకుగా ఉండటం కూడా ఒక కారణం.
>
> సుబ్బరాజు, సీఐ

> **మినీ బైపాస్ ప్రత్యామ్నాయం కాదు**
>
> రాష్ట్రీయ రహదారిలో వేలాది వాహనాలు సెకండ్ల వ్యవధిలో పదుల సంఖ్యలో వెళ్తుంటే ట్రాఫిక్ సమస్య ఎందుకుండదు? దానికి ప్రత్యామ్నాయంగా పట్టణానికి దూరంగా బైపాస్ లేదా, రహదారిలో రెండు మూడు చోట్ల ఫ్లైఓవర్లు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్య తీరే అవకాశం ఉంది.
>
> తంగిరాల వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకుడు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



పూనూరులో విశేష అలంకరణలో వేణుగోపాలస్వామి



వేటపాలెం: చిన్నికృష్ణుడికి ఊయల సేవ



అద్దంకిలో ఉట్టి కొడుతున్న యువకులు

అద్దంకి: శ్రీకృష్ణుడు పుట్టిన రోజు పండగ శ్రీకృష్ణ జన్మాష్టమి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారికి ఇష్టమైన వెన్నముద్దలను నైవేద్యంగా సమర్పించారు. సంతమాగులూరు మండలంలో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణతో అలరించారు.

చీరాల అర్బన్: కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం చీరాల్లోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పేరాల్లోని మదనగోపాలస్వామి దేవాలయంలో స్వామివారికి విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పాపరాజుతోటలోని శ్రీకృష్ణమందిరంలో విశేష పూజలు నిర్వహించారు.

వేటపాలెం: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వమించారు. ఆణుమల్లిపేట, రావూరిపేట, పందిళ్లపల్లి, చల్లారెడ్డిపాలెం, బొచ్చులవారిపాలెం, గ్రామాల్లోని వేణుగోపాల స్వామి దేవస్థానాల్లో కృష్ణాష్టమి పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కోలాట ప్రదర్శన చేశారు.

ఇంకొల్లు(చినగంజాం): కృష్ణాష్టమి వేడుకలను మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు చిన్ని కృష్ణుని అడుగులను ఇంటిలోనికి వేయడంతో పాటు ముగ్గులు వేసి గృహాలను అలంకరించారు. చినగంజాం భావన్నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదే విధంగా కడవకుదురు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.

కారంచేడు: ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పుట్టాయిపాలెం, సాయి నగర్‌లో చిన్నారులను శ్రీకృష్ణుని వేణధారణలతో అలంకరించి తమ భక్తిని చాటుకున్నారు.

మార్టూరు: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం మార్టూరు, జొన్న తాళి, రాజుపాలెం, ద్రోణాదులలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్టూరులోని శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులు శనివారం రాత్రి ఉట్టి కొట్టారు.

యద్దనపూడి: సర్వాభరణ భూషితుడైన గోపిక ప్రియవల్లభుని దర్శించుకునేందుకు భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. పిల్లనగ్రోవిని చేతబట్టిన నల్లనయ్య దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని భక్తులు పునీతులయ్యారు. సుప్రభాత పూజ, గోపూజ, 108 బిందెలతో అభిషేక పూజలు నిర్వహించారు. పోలూరు గీతామందిరంలో సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ధర్మరక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బల్లికురవ: మండలంలో వాడవాడలా కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఆలయాల్లో పూజలతోపాటు ఉట్టికోట్టే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొణిదెన గ్రామంలోని యజ్ఞనారాయణ మెమోరియల్ గోశాలలో గోవులకు ప్రత్యేక పూజతోపాటు ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నక్కబొక్కలపాడు పాతమల్లాయపాలెం, కొప్పెరపాలెం, సోమవరప్పాడు, ముక్తేశ్వరం, ఎస్ఎల్ గుడిపాడు, అండిపూడి, వల్లాపల్లి కొండాయపాలెం, వెలమవారిపాలెం, కూకట్లపల్లి గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జె.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణ జూనియర్ కళాశాలలో శనివారం శ్రీ క్రిష్టాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కళాశాల పీడీ, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, పీడీలు షేక్ అహ్మద్, సూరినాయుడు, నాగ వెంకట శివ, దాలి నాయుడు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



పాపరాజుతోటలో విశేష అలంకరణలో రాధాకృష్ణులు



గోపిక వేషధారణ



మార్టూరులో ఉట్టి కొడుతున్న యువకులు



కొణిదెనలో ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు



కారంచేడు పుట్టాయిపాలెంలో కృష్ణాష్టమి వేడుకల్లో భక్తుల ప్రత్యేక పూజలు

ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందనలు



మంత్రి గొట్టిపాటి నుంచి అవార్డు, ప్రశంస పత్రాన్ని స్వీకరిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర నాయుడు



అవార్డు స్వీకరిస్తున్న చీరాల తహసీల్దార్ గోపీకృష్ణ

చీరాల టౌన్: బాపట్లలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. చీరాల ఆర్డీఓగా పనిచేస్తున్న చంద్రశేఖర నాయుడు.. ఉత్తమ ఆర్డీఓ అవార్డు, ప్రశంస పత్రాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో డివిజన్‌లో విశేష సేవలందించిన ఆర్డీవోను మంత్రితో పాటు కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే కొండయ్య అభినందించారు. ఎస్పీ తుషార్‌డూడీ, తదితరులున్నారు. అలాగే తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణ ఉత్తమ తహసీల్దార్ అవార్డును అందుకున్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. చీరాల తహసీల్దార్‌గా పనిచేస్తున్న గోపీకృష్ణకు ఉత్తమ తహసీల్దార్ అవార్డు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అలానే చీరాల ఆర్డీవో సీసీగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ రమేష్‌కు ఉత్తమ సీసీగా అవార్డును మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ వెంకట మురళీ చేతుల మీదుగా అందుకున్నారు.

బల్లికురవ: అంబడిపూడి పశువైద్యాధికారిణి ఆర్. పావని కుమారి ప్రశంస పత్రం అందుకున్నారు. కలెక్టర్ జె. వెంకటమురళీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. బల్లికురవ ఎస్సై నాగరాజు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్లలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ఎస్సైగా ప్రశంస పత్రం అందుకున్నారు.

చీరాల: రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడి చేతుల మీదగా చీరాల ఒన్‌టౌన్ సీఐ ఎస్.సుబ్బారావు, రూరల్ సీఐ పి.శేషగిరిరావు, ఒన్‌టౌన్ ఎస్సై రాజ్యలక్ష్మి, రూరల్ ఎస్సై ఎ.చంద్రశేఖర్‌లు ప్రశంస పత్రాలను అందుకున్నారు. అలానే చీరాల ఎక్సైజ్ సీఐ పి.నాగేశ్వరరావు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.



మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న చీరాల ఒన్‌టౌన్ సీఐ, రూరల్ సీఐ, ఒన్‌టౌన్ ఎస్సై, రూరల్ ఎస్సై



బల్లికురవ: ప్రశంస పత్రం అందుకుంటున్న ఎస్సై



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న అంబడిపూడి పశువైద్యాధికారి



ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న చీరాల ఎక్సైజ్ సీఐ

ఘనంగా గౌతు లచ్చన్న జయంతి



వేటపాలెంలో గౌతు లచ్చన్న నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు



కోలలపూడిలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న స్థానికులు

వేటపాలెం: స్థానిక గౌడ సంఘం కమ్యూనిటీ హాల్లో గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పేరాల ఎస్‌బీఐ మేనేజర్ కట్టా బద్రినాగ్, గైరబత్తుని రవిబాబు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తిని గుర్తుచేశారు. ప్రస్తుతం యువత కూడా ఆయన్న స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని సూచించారు. ఎమ్మెల్యే, ఎంపీ మంత్రిగా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాయల సత్యనారాయణ, సెక్రటరీ డీఈఆర్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ కర్పూరు ప్రసాద్, కాటూరి వెంకటేశ్వర్లు, దాసరి శ్యామ్‌కుమారి, కర్పూవు శ్రీనివాసరావు, గౌడ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

మార్టూరు: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన సర్దార్ గౌతు లచ్చన్న నూట పదహారో జయంతి వేడుకలు శనివారం మండలంలోని కోలలపూడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒకసారి ఎంపీగాను, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా పేదల అభ్యున్నతి కోసం పనిచేసిన గౌతు లచ్చన్న జీవిత చరిత్రను స్థానిక నాయకులు కొనియాడారు. కార్యక్రమాల్లో కొలలపూడి గ్రామ సర్పంచ్ సతీష్ కుమార్, కల్లు సంఘం అధికారులు తాత హనుమంతరావు, కృష్ణయ్య, స్థానికులు ఎడవల్లి వీరనారాయణ, సాంబయ్య, రౌతు కోటయ్య, నాగార్జున, గణేష్, వెంకట్రావు, రవీంద్ర, చందు, శ్రీకాంత్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక డ్రగ్స్ వినియోగం హానికరం

కారంచేడు: చట్ట వ్యతిరేకమైన ఎలాంటి మాదక ద్రవ్యాలను తాము వినియోగించమని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. శనివారం కారంచేడు కల్యాణ మండపం, కాలువ సెంటర్‌ల వద్ద ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా గ్రామస్తులకు చట్ట వ్యతిరేక మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. గంజాయి, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగింమని వారితో ప్రతిజ్ఞ చేయించారు.

అద్దంకి రూరల్: డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అద్దంకి ఎస్సై నరసింహులు అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక బస్టాండ్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలై యువత భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న దాతలు, ఉపాధ్యాయ సిబ్బంది

ఇంకొల్లు(చినగంజాం): మండలంలోని దుద్దుకూరు ఆచార్య రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 35 మంది విద్యార్థినులకు శనివారం ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దుద్దుకూరు గ్రామ వికాస్ ట్రస్ట్, ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ ఫోరం, ఏకమస్ సంస్థ వారు సంయుక్తంగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులకు ప్రకాశం గ్లోబల్ ఫోరం సభ్యులు డాక్టర్ కొర్రపాటి సుధాకర్, గ్రామ వికాస్ ట్రస్ట్‌కు చెందిన నళిని సుబ్బరామయ్య స్వయంగా సైకిళ్లను అందజేశారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని నళిని సుబ్బరామయ్య, హెచ్ఎం కటారి భాస్కరరావు ప్రారంభించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు నిర్వహించనున్నట్లు హెచ్ఎం కటారి భాస్కరరావు తెలిపారు. గ్రామ వికాస్ ట్రస్ట్ సభ్యులు చెన్నుపాటి జనార్దనరావు మాట్లాడుతూ గ్రామ వికాస్ ట్రస్ట్ తరఫున అందజేసిన సైకిళ్ళను బాలికలు సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి సాధించాలన్నారు. సర్పంచ్ మల్లెల శ్రీనివాసరావు, కోమటి బాలయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జరుగుల బాలకృష్ణ, మోహనరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసాచార్యులు, కె. శంకరరావు, యు. చెంచయ్య, కేఎం విజయకుమారి, బి. బాలసుబ్రహ్మణ్యం, జి. చిన్నబాబు పాల్గొన్నారు.

పాఠశాలలకు వితరణ



వల్లాపల్లి ఉన్నత పాఠశాలకు అందజేసిన పోడియం



పాఠశాలకు బీరువాలు అందజేస్తున్న 1990-95 బ్యాచ్



పాఠశాలకు కుర్చీలు అందించిన దాతలు

బల్లికురవ: పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయులు పాఠశాలకు సుమారు రూ. 30 వేలేలువచేసే పోడియంను శనివారం బహూకరించారు. బల్లికురవ మండలంలోని వల్లాపల్లి ఉన్నత పాఠశాలలో చింతల సుబ్బారావు ప్రాథమిక విద్యను అభ్యసించారు. పాఠశాల స్థాయి పెంపుదలతో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. ఉడతా భక్తిగా సమావేశాల నిర్వహణకు పోడియం అందజేసినట్లు చెప్పారు. గ్రామ పెద్ద చింతల రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయభాస్కర్ గ్రామ సర్పంచ్ మందా మోహన్‌రావు, ఉపాధ్యాయులు దాత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జె.పంగులూరు: మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం చందలూరు 1990–95 బ్యాంచ్ పూర్వ విద్యార్థులు రూ. 2 లక్షల విలువ చేసే 10 బీరువాలను (60 లాకర్స్) క్యాబినెట్లు, 60 తాళాలను పాఠశాలకు అందజేశారు. జూన్ 1వ తేదీన పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల హెచ్ఎం గిరిజ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

జె.పంగులూరు: దాతల సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని విద్యలో రాణించాలని నూజిళ్ళపల్లి ఎంపీయూపీ పాఠశాల హెచ్ఎం వీరాంజనేయులు అన్నారు. మండల పరిధిలోని నూజిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్పాహారం నిమిత్తం పచ్చిపులుసు నాగేశ్వరరావు రూ. 5000 వేలు నగదు అందించారు. అనంతరం నూజిళ్ళపల్లి పీఎస్‌సీఎస్ అధ్యక్షుడే మద్దినేని కోటేశ్వరరావు రూ. 15 వేలు విలువ గల 20 కుర్చీలను పాఠశాలకు అందించారు. ఎస్ఎంసీ చైర్మన్ మద్దినేని శోభ, గురుస్వామి, సర్పంచ్ పెంట్యాల అరుణ, వేణు, పంచాయతీ కార్యదర్శి సందీప్, మద్దినేని వెంకటేశ్వర్లు, విశ్రాత ప్రధానోపాధ్యాయులు పెంట్యాల అంచరావు, చంద్రరావు, సుబ్బారావు, సురేష్, శివయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.